
# మనసు పొరన రెపరెపలు

పాండ్రంకి సుబ్రమణి



కాశీవిశ్వనాథం రాజేశ్వరరావుకి చిన్ననాటి నేస్తం. ఆ మాటకొస్తే స్కూలు రోజుల్నాటి స్నేహితులంటే రాజేశ్వరరావు అనంత ఆత్మానుభూతిని అర్పిస్తాడు. తనువెల్లా ధారపోసి ఆదరిస్తాడు. ఇప్పుడతని జీవన ప్రాంగణాన ఏకనిట్రాటలా మిగిలిన చిన్ననాటి మిత్రుడు కాశీవిశ్వనాథుడే!

మరో ముగ్గురు ఉదర పోషణార్థమై అడవి తీగల్లా దేశం నలుదిశలా పాకి- ఉత్తరాదిన ఈశాన్యంలో సంసారాలతో స్థిరపడ్డారు. అలాగని అనుబంధాలను తెగతెంపులు చేసుకునే తత్వం కాదతనిది. అవకాశం లభించినప్పుడల్లా వాళ్ల కూతుళ్ల పెళ్లిళ్లకి దూరాభారం అని చూడకుండా రెక్కలు కట్టుకొని వాలుతాడు. కాశీ విశ్వనాథంతో బాటు అటునుంచి వాళ్ల బంధుమిత్రులు ఇటువైపు వస్తే తప్పనిసరిగా వీలు చిక్కించుకొని స్టేషన్‌లో ఎదురు వెళ్లి పలకరింపుల చినుకులు చిలకరిస్తాడు. వాళ్లు వూరు దాటి పోయేంత వరకూ వాళ్లపై కన్నుంచి గమనిస్తాడు. ఎటొచ్చి పక్కనే వున్న కాశీవిశ్వనాథంతో సర్దుకుపోవడం కష్టతరంగా తయారవుతోంది.

అదేంటో తెలియదుకానీ కాశీవిశ్వనాథం నైజం ఆది నుంచి మింగుడు పడడం లేదు. మిత్రుడి పట్ల అటువంటి విరుద్ధ వ్యాకులత వ్యాపించడానికి కారణం లేకపోలేదు. తను పులకరింత పొందడానికి ఎదుటివాళ్లను చిక్కుముడుల్లో బిగించి ఉక్కిరి బిక్కిరి చేయడం అతనికో సరదా...పక్కనపోయే బల్లకడ్డం పడ్డట్టు తనకు సంబంధం లేని విషయాల్లో ముక్కుని గుచ్చి తన ఉనికిని నిలువనాటేందుకు అవిరళకృషి సల్పుతాడు. ఆ పోకడ తగదని-తనను మార్చుకొమ్మని రాజేశ్వరరావు విడిచే హెచ్చరికను పెడచెవిన చేస్తాడు.

మొన్న ఒక రోజు అటువేపు యేదో పనిపై వెళుతూ తనను చూసి పోవడానికి వచ్చాడు. అప్పుడు తమ కంపెనీ వసారాలో ఆవలివైపున సాంకేతిక విభాగానికి చెందిన కొందరు కార్మికులు హనుమంతుడి తోకంతటి కోర్కెల పట్టీలను చేతికి తగిలించుకొని ధర్నా ఉద్యమం చేస్తున్నారు.

అది పై నుండి గమనిస్తున్నప్పుడు కాశీ విశ్వనాథం అటు వస్తూ వీధి ఆరంభాన కనిపించాడు. కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజరు వాళ్లకు వ్యతిరేకంగా కొన్ని చర్యలు తీసుకొనేందుకు రిపోర్టు తయారు చేస్తున్నాడు. అప్పటికీ వాళ్ల ధర్నా ఆపకపోతే మేజిస్ట్రేటు చేత నిషేధాజ్ఞలను జారీ చేయించాలని వాళ్లను అక్కడినుంచి తరలించాలని ప్రతిపాదనలను రూపొందిస్తున్నాడు తను. కాశీవిశ్వనాథం ఆఫీసు కట్టడం ముందుకు వచ్చి, గేటు తీసుకొని తిన్నగా నడవలోకి ప్రవేశించాలి.

కాని అలా జరగలేదు. ధర్నా ఉద్యమకారుల ముందు ఆగిపోయి, మాటా మంతీ మాట్లాడి తిన్నగా వెళ్లి వాళ్ల మధ్య బాసింపట్టు వేసుక్కూర్చున్నాడు. మరి కాసేపటికి యేమనుకున్నాడో ఏమో తనలో తను నవ్వుకుంటూ వచ్చిన తోవన వెళ్లిపోయాడు తనను పలకరించకుండానే. ఆశ్చర్యం కాదు తల దిమ్మెత్తిపోయింది. తన నేస్తం రాను రాను మెంటల్ బ్రేక్‌గా మారడం లేదు కదా!

ముక్కు మొహమూ ఎరుగని ఉద్యమకారులతో ఆ అతిథిపూర్వక చర్చలేమిటి? తన కోసం వచ్చిన వాడల్లా తన వైపు మొహం కూడా చూడకుండా నిష్క్రమించడమేమిటి? తను ఆలోచిస్తూ గదిలోపలికి వెళ్లి కాసిని మంచినీళ్లు తాగి వచ్చేటప్పటికి అక్కడ ధర్నాకారులు లేరు. కోర్కెల పట్టీల బారులూ లేవు. ఉలికిపాటుతో కిటికీ వద్దకు వెళ్లి చూశాను. మూకుమ్మడిగా సాంకేతిక సిబ్బంది కంపెనీ ప్రాంగణంలోకి ప్రవేశిస్తున్నారు. సెక్యూరిటీ గార్డులకు తిక్కరేగినట్టుంది. వాళ్లు ఉద్యమకారులకు దారిస్తున్నారు. అపసోపాలు పడుతూ తను కిందకి వడివడిగా నడిచాడు. ఎండీ గది ముందు అందరూ చతికిలబడి ''చర్చలు ఆరంభించాలి! నేడే చర్చలు ఆరంభించాలి!! ఉత్పత్తే జీవనాధారం! అది లేనిచో మన మనుగడే ప్రమాదకరం!! అంటూ నినాదాలు లేవదీస్తున్నారు. అందుకే ఇటువంటి విపత్కర పరిస్థితి ఊహించే తను బోర్డు మీటింగులలో ప్రతిపాదించేవాడు. ఎండి గది పై అంతస్తులో వుండాలని, వింటే గదా! ఎండి గారి గదిలో పరిస్థితి ఎంతలా అతలాకుతమై పోతుందో! కాని అటువంటి దాఖలాలేవీ లేవు. ప్రసన్నవదనుడై ఎండి గారు సాంకేతిక కార్మిక వర్గ ప్రతినిధులను గదిలోకి ఆహ్వానిస్తున్నారు సాదరంగా



★★★

మిత్రులిద్దరూ గోదావరి ఎక్స్‌ప్రెస్ ఎక్కి కార్నర్ సీట్లో ఎదురెదురుగా కూర్చున్నారు. రాజేశ్వరరావు పెద్దమ్మాయికి మూడురోజుల క్రితం పెళ్లి సంబంధం వచ్చింది. ముందు చూపుగా ఓ సారి అబ్బాయి వాళ్ల ఊరెళ్లి ఇరుగుపొరుగుల్ని, ఊరి పరిసరాల్ని చూసి రావడానికి కాశీ విశ్వనాథాన్ని తీసుకొని రాజేశ్వరరావు బయలుదేరాడు.

సీట్లో సర్దుకుని కూర్చుని మంచినీళ్ల బాటిల్ నుండి రెండు గుక్కలు తాగి, మిగిలిపోయిన అంశాలను గుర్తుకుతెచ్చుకుంటూ అబ్బాయి ఉద్యోగ వివరాలు, వాళ్ల కుటుంబ పరిస్థితుల గురించి వివరించి చెపుతున్నాడు. అలా చెప్తూ చెప్తూ యేమనుకున్నాడో యేమో-రాజేశ్వరరావు చెప్పడం ఆపుచేసి అసంకల్పితంగా కాశీవిశ్వనాథం ముఖంలోకి లోతుగా తేరిపార చూశాడు. మిత్రుడి చూపుల్లో పెనవేసుకున్న భావతరంగాల్ని స్పర్శించాడు. ఆ భావతరంగాల కొసలమ్మట దాగి వున్న ప్రశ్న కూడా చదివాడు.

''ఒరేయ్ రాజేశా! నన్ను ముళ్లున్న మొగిలిపడ్డలా దూరంగా ఉంచడాన్కి పడరాని పాట్లు పడుతుంటావు కదా!అంటుకుంటే వదలని బంకమన్నులా చిన్నచూపు చూస్తావు కదా! మరి కూతురి జీవన స్రవంతికి చెందిన ఇంతటి ముఖ్యమైన పని పైన ఇంట్లో అంత మంది మార్బలం వుండగా నన్ను మాత్రం తోడ్కొని వెళుతున్నావు కారణం వివరించగలవా?

''నమ్మకం. నా నేస్తంపై నాకున్న నమ్మకం అంతే!!''

''నా పై నమ్మకమా!''

''అబ్బే, ఏదో ఆలోచనలో గిర్రున తిరుగుతూ ప్రేలినట్టున్నాను, మగతగా'' తొట్రుపాటు నుండి తెప్పరిల్లి అన్నాడు రాజేశ్వరరావు. అలా అంటూ లేచి వెళ్లి రైలు కదిలే లోపల వారపత్రికను కొనుక్కొచ్చి ముందేసుక్కూర్చున్నాడు.

అంతలో కుల్లా వేసుకున్న ఓ ముస్లీము ఆసామి కొడుకుతో పాటు వచ్చి కూర్చున్నాడు. మర్యాదస్తుడిలా వున్నాడు. కాశీవిశ్వనాథాన్ని చూసి సలాం చేశాడు. కొద్దిసేపటికి అయిదేళ్ల సాయిబుగారి అబ్బాయితో మాటల్లోకి దిగాడు.

సాయిబు కూడా అప్పుడప్పుడు మాట కలుపుతున్నాడు. కుర్రాడు సంభాషణా ప్రియుడిలా

## ప్లీజ్ అతగాడెవడో చెప్పమ్మా!

ఇండస్ట్రీలోకొచ్చి ఐదారేళ్లు మాత్రమే అయింది. ఇద్దరి చెల్లెళ్లనూ గ్లామర్ ఇండస్ట్రీకి పరిచయం చేసింది. ఇంతవరకూ బాగానే వుందిగానీ, ఈమధ్య ఒక మగాడి గురించి తెగ చెప్పుకొస్తోంది సమీరారెడ్డి. తెలుగులో నరసింహుడు, జై చిరంజీవ లాంటి సినిమాల్లో నటించిన సమీరా.. ఆ ఒక్కడు నాకు తెగ నచ్చాడు అని చెబుతోంది. ఇంతకీ ఆ మగాడెవడో చెప్పవూ ప్లీజ్ అని తన బెస్ట్‌ఫ్రెండ్స్ అడిగితే, అయ్యోరామా అదేం లేదు అంటూ సిగ్గుపడుతోంది. మొత్తానికి సమీరా ప్రేమలో పడిందనేది బాలీవుడ్‌లోనూ పుకార్లు వినిపిస్తున్నాయి. ప్రేమలో పడిందనేది అందరూ కనిపెట్టేశారుగానీ, ప్రియుడెవడో కనుక్కోలేకపోతున్నారు. కొందరు ఈ విషయాన్ని పనిగట్టేందుకు డిటెక్టివ్‌లుగా పనిచేస్తున్నారు లెండి!

వున్నాడు. కళ్లను అల్చిప్పల్లా చేసుకొని వింటున్నాడు. అదేదో ఉబుసుపోక సాగే తతంగమనుకుంటూ చివర కూర్చున్న రాజేశ్వరరావు.

'యోగమూ ఆయుర్వేదమూ కలిస్తే' అన్న వ్యాసాన్ని చదవడంలో నిమగ్నమయ్యాడు. మరి కాసేపటికి యేమైందో ఏమో తెలియదు.

"పాపా!పాపా!" అని తండ్రిని వాటేసుకొని గట్టిగా ఏడుస్తున్నాడు వాళ్ల అబ్బాయి. ఆ ముస్లీం ఆసామి బొటబొట కన్నీరు కార్చేస్తున్నాడు. తండ్రి దుఃఖాన్ని చూడలేక అతడి ముఖాన్ని తనవైపు తిప్పుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. తత్తరపాటుతో రాజేశ్వరరావు వార పత్రికను బల్లపైన పడేసి అబ్బాయి భుజంపైన చేయివేసి కుదుపుతూ అడిగాడు.

"ఏమయింది నాయనా? ఆ కుర్రాడు నిశ్శబ్దంగా చూపుడు వేలెత్తి కాశీవిశ్వనాథం వైపు చూపించాడు. రాజేశ్వరరావు అసహనంతో ఒళ్లంతా ప్రకంపించింది.

"వాటీస్‌దిస్ కాశీ! నీకెన్ని సార్లు చెప్పాను. ఎదుటివారిని ఇబ్బందికి గురిచేసి మనం బావుకునేదేం లేదని, ఏదో మాట కలిపారు కదాని ముక్కు ముఖం ఎరుగని మూడో మనిషిని అనరాని మాటలు అని దుఃఖ బాధితుడ్ని చేస్తావా?"

"నేనసలు ఆయనతో ఒక్కమాట చెప్పలేదు. అంతా వాళ్ల అబ్బాయిని ఉద్దేశించి అన్నాను. అదీనూ సరదాగానే మాట్లాడాను. ఈయనెందుకు ఇంత ఎమోషనల్‌గా అయిపోతున్నారో నాకర్థం కావడం లేదు."

"గట్టిగా గిల్లేసి నంగనాచిలా ఉయ్యాల ఊపడం అంటే ఇదేరా కాశీనాథం. వెళ్లి ఆ పెద్దమనిషిని ఊరట కలిగించిరా ప్లీజ్!!"

"నీవు కూడా ఆయనతో కలిసి ఎమోషనల్ అయిపోతున్నావు రాజేశా!"

"నీకున్న ఏకైక జబ్బు అదేకదరా! ఎదుటివారిని ఎమోషనల్ చేసేసి నువ్వు మాత్రం మంచుకొండలా ఒదిగి కూర్చుంటావు. అంతే కదరా!"

అంటూ రాజేశ్వరరావు కదలివెళ్లి సాయిబు పక్కన కూర్చుని అనునయంగా అన్నాడు.

"మా వాడు మంచివాడే! ఎవ్వరికి కీడు తలపెట్టని స్వభావం. కానీ అప్పుడప్పుడు ఓవర్ యాక్టివ్‌గా మాట్లాడేస్తుంటాడు. మీరు చెప్పండి. సాయిబుగారూ ఏం జరిగింది? మిమ్మల్నేమన్నాడు?"

అతను తల అడ్డంగా తిప్పాడు.

"అంటే- ఏమీ జరగలేదంటారా?"

అతను అవునన్నట్టు తలూపాడు.

"మరి ఏమీ జరగలేని దానికి ఇంతలావు ఇదయిపోవడం దేనికండీ!"

"అసలు విషయం నేను చెప్తాను రాజేశా! చాలా సేపట్నించి గమనిస్తూ కూర్చున్నాను. ఆ అబ్బాయి తండ్రి ఒళ్లో గారాబంగా కూర్చుని తండ్రి షర్ట్‌ని విడిచిపెట్టకుండా తండ్రినే అంటిపెట్టుకూర్చున్నాడు. ఆయన లాట్రిన్ వైపు వెళుతుంటే అక్కడికి కూడా వెన్నంటి వెళ్లాడు. ఆయన మాత్రం ఇసుమంత కూడా విసుక్కోకుండా 'అది తింటావా, ఇది తింటావా! అంటూ బుజ్జగించి కొడుకుని ప్రేమతో ముంచెత్తుతున్నాడు. అప్పుడు ఒక మాట నా మనసును చీల్చుకుంటూ బయటకు వచ్చేసింది. దానిని భావమను, మాటను-తానుగా వచ్చేసింది సుమా!!

"మీ తండ్రి కొడుకులను చూస్తుంటే కడుపులో బిందెడు పాలు పోసినట్టుంది. కాని ఒక వాస్తవం మాత్రం నా వెన్నుపూసను తడ్తూనే వుందండి సాయిబుగారూ! అన్నాను.

సెలవివ్వండి అన్నారాయన. అప్పుడు నేనన్నాను కదా....

"మరేం లేదు సాయిబుగారూ కొడుకుని గుండెలోని దీపంలా సాకుతూ వస్తున్నారు. ఇదే కొడుకు కాస్త పెద్దాడయితే డిమాండ్ల వర్షం నెత్తిన కురిపిస్తాడు. కోర్కెల గునపంతో గుద్దుతాడు. తండ్రి ప్రమేయం లేకుండానే ఒక గర్ల్‌ఫ్రెండ్‌ని వెతికి పెట్టుకొంటాడు. ఆ తర్వాత ఒక స్త్రీకి భర్తగా మారి మొనగాడవుతాడు అప్పుడు...

చిన్ననాటి నుండి ఊపిరిపోస్తున్న మీ మమతానురాగాలను జ్ఞాపకం వుంచుకుంటాడా? అని ఆశ్చర్యం ప్రకటించాను. అంతేరా రాజేశా! దానికే కొడుకు ఇప్పుడే దూరం అయిపోయినట్లు ఫీలయిపోతూ, మనల్నందరిని ఫీలయిపోయేట్టుగా చేస్తున్నాడురా ఈ సాయిబు"

రాజేశ్వరరావు "అంతేనా సాయిబుగారూ" అంటూ నిదానంగా అడిగాడు. అతను అవునన్నట్లు తలూపాడు.

"మీరు మరీనండి మావాడికి సమయం సందర్భంలేకుండా ఆకాశ వీధిన రెక్కలు కట్టుకొని వాలడం అలవాటు. నా తరపున మాటిస్తాను వినండి. మీరు వయోవృద్ధులయేంతవరకూ మీ అబ్బాయి భార్యా సమేతంగా మీ వద్దనే వుంటాడు చాలా?"


"నేను దుఃఖిస్తున్నది మా అబ్బాయి దూరాలు పోతాడని కాదండి"

"కాదా?"

"ఊహూ! నేను ముగ్గురు అక్కయ్యలు పుట్టిన తర్వాత కలిగిన ఏకైక కొడుకుని. కడపటి వాడిని. అందుచేత ఇంటిల్లిపాది నన్ను అందలం ఎక్కించేవాళ్లు. కానీ మా బాబాగారు ప్రేమతో అందరికంటే మిన్నగా చూసుకునేవారు. మిన్నగా చూసుకునేవారంటే మీకు సరిగా బోధపడకపోవచ్చుయ్యా! తల్లిలా నన్ను చూసుకునేవారు. ఆయన ముసలివాడయిన తరువాత పనికి వెళ్లడం మానుకున్న తరువాత, మా ఇంటి పరిస్థితులకు నిస్సహాయంగా తలొగ్గి ఆయనను మా పెద్దక్కయ్య ఇంటికి పంపించేసాను"

"అంతే కదా! మరేమీ ఫర్వాలేదు. మీరిప్పుడు మీ అక్కయ్య ఇంటికి వెళ్లి మీ నాన్నగార్ని మీ ఇంటికి తీసుకువచ్చేయండి. మీ హృదయం ఎంత తేలికైపోతుందో అప్పుడు చూడండి"


"ఆయన లేరు. మా పెద్దక్కయ్య ఇంట్లోనే కన్ను మూసారు. నా కంటే నికృష్టమైన జన్మ ఈ ప్రపంచంలో మరెక్కడైనా వుంటుందా?" సాయిబుగారి దుఃఖం ఈసారి కాశీవిశ్వనాథున్ని సూటిగా తాకింది.



"మరేం లేదు సాయిబుగారూ కొడుకుని గుండెలోని దీపంలా సాకుతూ వస్తున్నారు. ఇదే కొడుకు కాస్త పెద్దాడయితే డిమాండ్ల వర్షం నెత్తిన కురిపిస్తాడు. కోర్కెల గునపంతో గుద్దుతాడు. తండ్రి ప్రమేయం లేకుండానే ఒక గర్ల్‌ఫ్రెండ్‌ని వెతికి పెట్టుకొంటాడు. ఆ తర్వాత ఒక స్త్రీకి భర్తగా మారి మొనగాడవుతాడు అప్పుడు... చిన్ననాటి నుండి ఊపిరిపోస్తున్న మీ మమతానురాగాలను జ్ఞాపకం వుంచుకుంటాడా?

"సారీ! సాయిబుగారూ! మీదుఃఖాన్ని రెట్టింపు చేసాను. అయినా మీరు తండ్రిపై ప్రేమ లేక అలా చేయలేదు కదా! పరిస్థితుల ఒత్తిడికి ఆనాడు అలా చేసుంటారు. ఈ న్యాయమైన కారణం మీ తండ్రికి తెయకుండా పోతుందా?"

అలా అంటూ అతను తన కార్నర్ సీటు వైపు కదిలి కిటికీ గుండా బయటకి చూస్తుండిపోయాడు. అతని కళ్లకు సర్రున వెనక్కి జారిపోయే చెట్లూ, గుట్టా స్తంభాలు-గిర్రున తిరిగే మానవాకారాల్లా కనిపించసాగాయి.



**ప్రతి మనిషి తన పిడికెడు గుండెలో ఏదో ఒక మూల పుట్టెడు గుబులుని దాచుకుంటూ బతుకీడ్చుకుంటూ జీవనయానం చేస్తుంటాడు కాబోలు! అలా ఆలోచిస్తూ విచిత్ర మానవ ప్రవృత్తుల గురించి పలువిధాల విశ్లేషిస్తూ తలతిప్పి చూశాడు. అక్కడ రాజేశ్వరరావు లేడు. కొన్ని నిమిషాలు నిరీక్షించి రాకపోయేసరికి మిత్రుడి ఉనికి తెలుసుకునేందుకు లేచి వెళ్లాడు కాశీవిశ్వనాథం.**

ప్రతి మనిషి తన పిడికెడు గుండెలో ఏదో ఒక మూల పుట్టెడు గుబులుని దాచుకుంటూ బతుకీడ్చుకుంటూ జీవనయానం చేస్తుంటాడు కాబోలు! అలా ఆలోచిస్తూ విచిత్ర మానవ ప్రవృత్తుల గురించి పలువిధాల విశ్లేషిస్తూ తలతిప్పి చూశాడు. అక్కడ రాజేశ్వరరావు లేడు. కొన్ని నిమిషాలు నిరీక్షించి రాకపోయేసరికి మిత్రుడి ఉనికి తెలుసుకునేందుకు లేచి వెళ్లాడు కాశీవిశ్వనాథం.

బోగీ ప్రవేశ ద్వారం దగ్గర నిల్చున్న రాజేశ్వరరావుని చూసి...

''ఇక్కడ వున్నావా? నేనెక్కడెక్కడో వెతికాను. అని పిలిచాడు. చేతి రుమాలుతో ముఖం తుడుచుకుంటూ తల తిప్పి చూశాడు. అతడి కళ్లు ఎర్రబడి వున్నాయి.

''అదేమిట్రా రాజేశా! ఆ పెద్దమనిషి కాస్తంత ఎమోషనల్ టైపులో ఉన్నాడు. చిన్న విషయాలకు చలించిపోయి వాతావరణాన్ని చిత్తుచేశాడు. నువ్వు కూడా అంత ఎత్తున ఎమోషనల్‌గా ఫీలయిపోతే ఎలారా! ఎనీహౌ... ఐ యామ్ రియల్లీ సారీ! ఇక పైన నోరు మెదపకుండా వుంటాలే! ఐ ప్రామిస్''

''లేదురా కాశీవిశ్వనాథం. నీ పైన నాకెటువంటి కినుకా లేదురా! నీవు ఉచ్చరించిన ప్రతి మాటలోనూ బోలెడు అర్థం ఉందిరా. సమయానికి చేరదీయలేని మానవ సంబంధాలకు అర్థం ఏముంది? ఇప్పుడు నాపైన నాకే కోపం వస్తుందిరా. పట్టరాని కోపం ముంచుకొస్తున్నది''

''కమ్ అవుట్...అండ్ ఓపెన్ యువర్ మైండ్ రాజేశా! ఇటువంటి సంఘటన నీ జీవితంలో కూడా ఎప్పుడైనా జరిగిందా?'' రాజేశ్వరరావు బదులివ్వలేదు.

రైలు బండి మైదానం వెంబడి వెళుతోంది. కొన్ని నిముషాల పాటు మైదానంలోని చెట్లనూ, పుట్టలనూ చూస్తూ వుండిపోయి...వెనక్కి తిరిగి తలూపాడు. అతడి కనురెప్ప చూరునుండి కన్నీటి చుక్కలు రాలుతున్నాయి.

''అపరాధభావం... ఎటువంటిదైనా సరే...అగ్ని శేషం వంటిది. జ్ఞాపకాలలో దానికి మిగల్చకూడదు. ఇప్పుడుచెప్పగలవా? లేక రాజమండ్రి చేరిన తరువాత సావకాశంగా మాట్లాడుకుందామా?''

''లేదురా... ఇప్పుడే ఇక్కడే చెప్పాలిరా! అంత వరకూ ఇంతటి భారాన్ని నా గుండె ఓర్వలేదురా విశ్వనాథం! మాది ఉమ్మడి కుటుంబం బోలెడు ఆర్థికపరమైన ఇబ్బందులుండేవి. ఉమ్మడి కుటుంబంలో బాధలు పంచుకునే వారుంటారు కానీ మా ఇంటా బయటా కష్టాలు క్రీనీడలా వెంటాడుతుండేవి. ముఖ్యకారణం మా బాబాయికి ఐదుగురు పిల్లలు. అదేమి తత్వమో తెలియదు. ఉద్యోగం సద్యోగం లేకుండా కాలం గడుపుతుండేవాడు. నేను మా అక్కయ్య ఇద్దరమే వుండేవాళ్లం. కానీ నిరంతరం సమస్యల్ని ఎదుర్కొనే వాళ్లం. మా బాబు నన్ను ఎలాగైనా చదివించి పైకి తీసుకురావాలని ప్రయత్నించేవాడు. కాలాన్ని గుణించకుండా పొలం పనుల్లో మునిగి వుండేవాడు. అందరి భారాన్ని నెత్తికెక్కించుకునేవాడు. ఏదైనా సరే... ఒక పరిమితి దాటితే వికటిస్తుందంటారు. విశ్రాంతిని మరచి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల మా బాబుకి రెండు సీల మండలాలు గట్టిపడి భోజనం చేసేటప్పుడు బాసింపట్టు వేసుక్కూర్చోవడం ఇబ్బందయ్యేది. రెండు కాళ్లు బార్లా చాపి కూర్చుని తినేవాడు. నాకప్పటికే ఒకటి అర్థం కావడం లేదు. మా బాబుని మందు మాకులు తినమని ఎవ్వరూ అడిగేవారు కాదు. అమ్మకూడా మిన్నకుండేది. ఎందుకని? ఇంట్లో పరిస్థితులు అంత దారుణంగా ఉండేవేమో!

నేను కాలేజీ క్యాంపస్ ఇంటర్వ్యూలో నెగ్గుకొని కంపెనీ హెడ్‌క్వార్టర్స్ వున్న కోయంబత్తూరు వెళ్లాను. ఆర్నెల్లు ట్రైనింగ్ పీరియడ్. ఈ కాలం వ్యవధిలోనే ప్రొబెషనరీ పీరియడ్ కూడా పకడ్బందీగా ముగించాలి. చాలా శ్రద్ధాసక్తులతో రెంటిలోనూ తేరుకోవాలి. ఎందుకంటే...నేను ట్రైనింగ్ పూర్తి చేసుకొని ప్రొబేషన్ ఎగ్జామ్‌లో పొందిన మార్కులను బట్టి...నాకివ్వబోయే జీతాన్ని...తదితర సౌకర్యాలు నిర్ణయిస్తారు. ఆసమయంలో ఊళ్లో మా బాబు మంచాన పడ్డాడు. అలా మంచాన పడ్డ మా బాబు మళ్లీ లేవలేదు. ప్రాణాలు వదిలారు.''

''మీ ఇంట్లో వాళ్లు పెద్ద పొరపాటు చేశారు. మీ నాన్న మంచానపడ్డప్పుడే నీకు కబురు అందించాల్సింది. అది వాళ్ల బాధ్యత కూడాను.''

''జరిగిందేమిటంటే మా బాబు చనిపోయిన తరువాత కూడా మా వాళ్లు కబురందించలేదు'' అది విని కాశీవిశ్వనాథం నిశ్చేష్టుడయ్యాడు. రెప్ప వేయకుండా కొన్ని క్షణాలు చూస్తుండిపోయాడు.

''ఎందుకిలా చేశారు?'' నిశ్శబ్ద తరంగాల మధ్య మాటల్ని దొర్లిస్తూ నోరు తెరిచాడు ఎట్టకేలకు విశ్వనాథం.

''మా బాబు మాట ప్రకారం జరిగింది. ఇంట్లో వాళ్లని నిందించి ప్రయోజనం లేదు. భూమిని నమ్ముకుని బతుకుతున్న మనం నాలుగు చెరుగులా అప్పులు తీసుకొని, నానావిధాల ఎరువులు, పురుగుల మందులు మట్టి తల్లిపై రుద్దాం గానీ, దైవ కృప కోసం ప్రాకులాడలేదు. ఆ విధంగా వరుణదేవుడి ఆగ్రహానికి నోచుకోలేకపోయాం. మన వంశంలో వాడొక్కడే చదువుల తెప్పతో పైకి తేలడానికి ప్రయత్నిస్తున్నాడు. వాడి భవిష్యత్తుకు గొడ్డలి పెట్టు పెట్టకండి. మనం తీసుకున్న ఋణాన్ని వాడినెత్తిన రుద్దకండి. ట్రైనింగ్ ముగించుకొని ఉద్యోగంలో స్థిరపడ్డాక నా చావు కబురు అందజేయండి. నా మాట మీరెవ్వరూ జవదాటరని నమ్ముతున్నాను'' అంటూ మా బాబు కన్ను మూసారు.

''మైగాడ్! అంటే నీ వైపు పొరపాటు లేదన్న మాట'' మిత్రుడికి ఊరట కలిగించేలా మార్దవంగా అన్నాడు కాశీవిశ్వనాథం.

మిత్రుడి భుజంపైన చేతులుంచి నిర్వికారంగా నవ్వుతూ అన్నాడు రాజేశ్వరరావు.

''నాకు ఉపశాంతి కలిగించడానికి నువ్వేదో మాటలతో మాలలు కడుతున్నావు కానీ, కొన్ని సమయాలలో మన మాటలు, వాదనలు కొన్ని మానవానుభూతులకు అందవు. గుండె గుడిలో ఆ అనుభూతులు జ్ఞాపకాల గంటలై మ్రోగుతూనే వుంటాయి. మన కొన ఊపిరి వున్నంత వరకూ'' మిత్రుడి మాటలకు కాశీవిశ్వనాథం కళ్ల నుండి వాన చిప్పిల్లింది.

తను లేవదీసిన దుమారం తనకు మాత్రం తాకకుండా వెళ్తుందా ఏమిటి? నిశ్చింతతో నిండుదనంతో తొణికిసలాడే సముద్రానికి సహితం అంతర్మథనం తప్పదు కదా!

★